విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, జూలై 2023

ఏపీ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఈ నెల 21 న జరుగు ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సదస్సు ఉదయం 10గంటలకి ప్రదర్శన కృష్ణ కళామందిర్ నుండి డిపిఆర్సి బిల్డింగ్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యలయంలో సీపీఐ నాయకులు చేతుల మీదగా ఫోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి,రజక సంఘము నాయకులు నీలకంఠ, నాగరాజు,లక్ష్మీ నారాయణ ,సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి పి.రామాంజనేయులు,సీపీఐ రాష్ట్ర నాయకులు మురళీ కృష్ణా పాల్గొన్నారు.మాట్లాడుతూ...పాలకులు కూడా కార్పొరేట్ కొనసాగిస్తున్న రజక వృత్తిదారుల రుచి కాపాడ,దానికి ప్రోత్సాహాలను సబ్సిడీలను ఇవ్వాలని అన్నారు.ముడి సరుకులు ధరలు తగ్గించి సబ్సిడీ ధరలకు అందించాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగంలో ఉన్న అన్ని విభాగాల్లో దోబీ ఉద్యోగాలు వృత్తిని రజకులకే కేటాయించాలని,ధోబి గాట్లను ప్రభుత్వమే ఏర్పాటు చేసి నీరు మరియు విద్యుత్తు తదితర మౌలిక సౌకర్యాలను ప్రభుత్వమే ఉచితంగా కల్పించాలని,ఎల్కేజీ నుండు ఉన్నత విద్య వరకు రజకుల పిల్లలకు పాఠశాలల్లో సీట్లు రిజర్వేషన్ ఉచితంగా ఇవ్వాలని,గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు మరియు పక్కా గృహాలు కేటాయించడంలో రజకులకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, రజకుల కొరకు ధోబి గార్ట్ దగ్గర కేటాయించిన భూములు కొన్నిచోట్ల కబ్జాకు గురైన మరియు కబ్జాదారులు ప్లాట్లు చేసి అక్రమ సంపాదనకు పాల్పడినారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని రబ్జాకు గురైన ధోబి ఘాట్లు భూము లను కాపాడి వాడిని రజకులకే కేటాయించి న్యాయం చేయాలని,అదేవిధంగా ధోబి గాట్లు కొరకు కేటాయించిన భూములు అన్ని ప్రాంతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వాటిని కాపాడాలని డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాతాలో చేర్చాలి అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు సామాజిక భద్రత చట్టాన్ని తీసుకొచ్చి రక్షణ కల్పించాలని,50 సంవత్సరాల నుండిన ప్రతి ఒక్క రజకునికి వృద్యాప పింఛను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రజక వృత్తిదారులు గోపాల్, లక్ష్మీనారాయణ,ప్రసాదు నారాయణ, చిట్టి, రామాంజనేయులు ,యుగంధర్ ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సెస్సు బకాయిలు వసూలు చేసి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర - అనంతపురం : జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం చైర్మన్ ఉమామోహన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఉద్యోగులు హాజరైన్నారు. అనంతరం శ్రీయుత చైర్మన్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయ సెస్సు భాకాయిల వసూలకై ఉద్యోగస్తులందరు కృషి చేయాలనీ, సెస్సు వసూలు కాకపోతే రాబోవు కాలంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇవ్వలేని పరిస్థితులలోసంస్థ ఉందని తెలియజేశారు. ఉద్యోగులు గ్రంథాలయంలో మెంబర్షిప్, పాఠకుల సంఖ్య పెంచా లని తెలియ చేశారు. జిల్లా గ్రంథాల య కార్యదర్శి రమ మాట్లాడుతూ చాలా గ్రంథాలయ భవనాలు శిథిలా వస్థకు చేరుకున్నాయని, కొన్ని గ్రంథాలయాలకు ఇంకా సొంత భవ నాలు లేవు అని, ఉద్యోగస్థులు అందరూ స్థల సేకరణకు సంబంధిత అధికారులను, దాతలను కలిసిస్థలం కొరకు కృషిచేయాలనీ తెలియ చేశారు. గ్రంథాల య సంస్థ మాజీ చైర్మన్ ఎల్ఎమ్. మోహన్‌రెడ్డి,ఉద్యోగంసంఘ నాయకులు,గ్రంథాలయఉద్యోగులు పాల్గొన్నారు.

కిమ్స్ సవీరా ఆస్పత్రిలో చికిత్సతో ప్రాణదానం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : పది రోజుల పసి పాప... నెలల నిండకముందే జన్మించింది.

తీవ్రమైన ఇన్ఫెక్షన్ సోకడంతో శరీరంలోని అవయవాలన్ని దెబ్బ తిన్నాయి. అంతేకాకుండా కార్డియాక్ అరెస్టు కావడం ఇంకా సంక్లిష్టంగా మారింది. సాధారణంగా గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్టు అనగానే కాస్త పెద్దవయసు వాళ్లకు లేదా నడివయసు వాళ్లకు వస్తుందని అనుకుంటాం. కానీ, కేవలం 10 రోజుల వయసున్న పాపకు కార్డియాక్ అరెస్టు కావడమే క్లిష్టతరం అనుకుంటే.. సీపీఆర్ చేసి ఆ పాపను రక్షించడం మరింత విశేషం. దెబ్బతిన్న అవయవాలను ఎలా పని చేయించారో... కార్డియాక్ అరెస్టు నుంచి పాప ఎలా కోలుకుందనే విషయాలను కిమ్స్ సవీరా ఆస్పత్రికి చెందిన సీనియర్ పీడియాట్రీషియన్ డాక్టర్ మహేష్, పీడియాట్రీషియన్ డాక్టర్ శ్రీరామ్ పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికై ధర్నా

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పేదల నివాసం ఉండే శివారుకాలనీల్లో సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం సీపీఐ ధర్నా నిర్వహించింది. కళ్యాణదుర్గం పట్టణంలోని జోగబండ కాలనీవాసుల ఎదుర్కొంటున్న విద్యుత్, రోడ్,నీటి సమస్యలను వెంటనే తీర్చాలని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి గోపాల్, పట్టణ కార్యదర్శి ఓంకార్ కాలనీ వాసులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఆందోళన చేస్తున్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్, పట్టణ సీఐలు గమనించి ఆర్డీఓ కార్యాలయానికి వచ్చారు. సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామని, ఉన్నతాధికారులతో మాట్లాడతామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.కాలనీ వాసులతో పాటు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో ఉన్న జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి ఆర్డీటి సౌజన్యంతో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం బాల్య వివాహాలపై షార్ట్ ఫిలిం ద్వారా అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయస్సులోనే వివాహాలు చేయకూడదన్నారు. మహిళలకు 18సంవత్సరాలు, పురుషులకు 22సంవత్సరాలు పైబడిన తర్వాత వివాహాలు చేయాలని ఆయన సూచించారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల అనేక అనర్థాలకు గురవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచ్చివాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య అధినేతకు అశ్రునివాళి

విశాలాంధ్ర- తాడిపత్రి : పట్టణంలోని కాల్వ గడ్డ వీధిలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది కలసి పాఠశాల అధినేత డాక్టరు. బి.యస్. రావుకు అశ్రు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి ఎస్ రావు మరణ వార్త వినగానే కన్నటిపర్యంతమయ్యామన్నారు. డాక్టర్ బి.యస్.రావు స్వాతంత్ర్య దినోత్సవం 15వ తేదీ ఆగస్టు 1947లో జన్మించినారు. ఆయన తన 76 సంవత్సరాల జీవితంలో ఎంతోమందికి ఉపాదిని కల్పించడమే కాక విద్యార్థినీ విద్యార్థులు ప్రస్తుత పోటి ప్రపంచంలో నెగ్గుకు రావ దానికి అవసరమైనటువంటి విద్యా ప్రణాళిక్లను ఏర్పాటు చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు తమ యొక్క విద్యాసంస్థల ద్వారా విలువలతో కూడిన విద్యను అందించి వారి యొక్క మేధోశక్తిని పెంపొందించి వారు ఉన్నత స్థానంలో స్థిర పడేవిధంగా కృషి చేశారు. ఈయన ఈనెల 13వ తేదీన అనారోగ్య కారకంగా మరణించడం జరిగింది. వీరియొక్క ఆత్మను శాంతి కలగాలని తాడిపత్రి శ్రీచైతన్య పాఠశాలలో సంతాప సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపు బాంబు, డీన్ నాగార్జున, ఇన్చార్జి నాగరాజు, భోధన భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ, అటవీ భూములు ఏళ్ళ తరబడి సాగు చేసుకుంటున్న నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, శింగణమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణ స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దయ్య వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో శింగణమల నియోజక వర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండలానికి చెందిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం నిర్వహించారు.ఆ సంఘం సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దయ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఏళ్ళ తరబడి ప్రభుత్వ,అటవీ,బంజరు భూముల్లో గ్రామీణ ప్రాంతాల పేదలు సాగు చేసుకుని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అలాంటి వారికి సాగు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల పట్ల కళ్ళు తెరవాలన్నారు.ప్రభుత్వ హామీతో బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు.అడవిని నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులకు వనసంరక్షణ సమితులు ఏర్పాటు చేయాలన్నారు.అటవీ హక్కుల చట్టం ద్వారా ఆయా భూములపై సాగుహక్కు కల్పించి వారి కుటుంబజీవన ప్రయాణానికి తోడ్పాటును అందించాల్సిన ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు తమ బ్రతుకులు మార్చుకోవాలంటే ప్రతి పేదవాడికి ఖచ్చితంగా భూమి ఉండాలన్నారు.గతంలో అనేక భూ పోరాటా లు చేసి పేద రైతులు, వ్యవసాయ కార్మికులకు భూములు సాధించి పెట్టిన ఘనత సీపీఐ దే నని గుర్తు చేశారు. ఇప్పటి వరకు పాలక ప్రభుత్వాలు ఏనాడూ పేదలకు భూము లిచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరు పేదలకు భూములు పంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం బుక్కరాయ సముద్రం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.వ్యకాస మండల అధ్యక్షుడుగా గంగన్న, ప్రధాన కార్యదర్శిగా తిరుపతయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీరాములు,సహాయ కార్యదర్శులుగా రామక్రిష్ణ, ప్రసాద్, కోశాధికారిగా విజయ్‌ను ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు,బుక్కరాయ సముద్రం సీపీఐ మండల కార్యదర్శి మర్రిస్వామి, శింగణమల మండల కార్యదర్శి రామంజి,నాయకులు వెంకట, నాగేంద్ర,పెద్ద తిరుపతయ్య, నాయకురాలు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

జేఎన్టీయూలో విదేశీ విద్యార్థులకు అవకాశం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థులకు కోర్సులు అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు అవకాశం

ఆహ్వానిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన పేర్కొన్నారు. కోర్సుల వివరములు బీ.టెక్ - సివిల్ ఇంజినీరింగ్, ఈఈఈ, మెకానికల్, ఈసిఈ, సిఎస్ఈ, కెమికల్ , పుడ్ టెక్నాలజీ యం.టెక్,స్ట్రక్చరల్ ఇంజినీరింగ్, బిడ్జేస్, టన్నెల్స్, ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్, పవర్%ఢ% ఇండస్ట్రియల్ డ్రైవ్స్, రిఫ్రిజి రేషన్, ఎయిర్ కండీషనింగ్, అడ్వాన్స్డ్ మ్యాని ఫ్యాక్చరింగ్ సిస్టమ్స్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్ కమ్యునికేషన్ సిస్టమ్స్, వి.యల్.యస్.ఐ. డిజైన్, కంప్యూటర్ సైన్స్, నానో టెక్నాలజీయం. సి.ఎ,యం.బి.ఎ. - జనరల్ మేనేజ్ మెంట్, పిన్ టెక్ , బిజినెస్ ఎనలటిక్స్. అర్హతలు బీ.టెక్ :- 10 o2 లేదా పరీక్ష యం.టెక్ :- బీ.ఇ/బీ.టెక్ , యం.బి.ఎ. ఏదైనా అండర్ గ్రాడ్యుయేట్ ఉత్తీర్ణత యం.సి.ఎ., అండర్ గ్రాడ్యుయేట్ ఉత్తీర్ణత (గణిత శాస్త్రము ఒక కోర్సుగా ఉండాలన్నారు. దరఖాస్తులకు ఆఖరు తేది. 15.07.2023 మరింత సమాచారం దరఖాస్తు కోసం విశ్వవిద్యాలయం వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - కంబదూరు : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోని

కంబదూరు మండలం అండేపల్లి,మంధ కుర్లపల్లి, వంటారెడ్డి పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకంపనులను శుక్రవారం పరిశీలించారు. వంట రెడ్డి పల్లి గ్రామంలో మిగతా చోట్ల ఉపాధి పనులు జరగలేదని గమనించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆయా గ్రామాల్లో కూలీలకు పనులు చూపించా లని కోరారు. కోనేరు రంగారావు సిఫార్సు అసైన్మెంట్ భూమిఎస్సీ ఎస్టీకి భూములే నిరుపేదలకు రెండు ఎకరాలు పంపిణీ చేయాలని కోరారు. అదేవిధంగా మేట్లకు గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న అనంతపురంలో సదస్సు ఏర్పాటు చేశామని ఉపాధి హామీ కూలీలు తరలివచ్చి సదస్సు జయప్రదం చేయాలని జిల్లా సబ్ కమిటీ మెంబర్, కె.అంజనేయులు, జిల్లా ఆఫీసు బేరర్స్ నాగమణి కళ్యాణదుర్గం తాలూకా నాయకులు బి.నాగభూషణ,తిమ్మ రాయుడు తదితరులు కోరారు.

శిక్షణ తరగతులు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఐఎఫ్టియు గుంతకల్లు డివిజన్ కార్యదర్శి చిన్నా, పిడిఎస్‌యు గుంతకల్ నియోజకవర్గం కార్యదర్శి రంగస్వామి మాట్లాడుతూ.... ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను గుంతకల్లులో జూలై 29,30వ తేదీన నిర్వహించాలని తీర్మానం చేశామని తెలిపారు.నాయకులు కార్యకర్తలు అందరూ కృషిచేసి శిక్షణ తరగతులను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదున మనువాద హిందూ మతోన్మాదముతో మతకర్షణలు సృష్టిస్తూ ప్రజల మధ్యన విభజనను తీసుకురావడం జరుగుతున్నదని ఉమ్మడి పౌరస్మృతి పేరుతో మైనార్టీ వర్గాల హక్కులను కాలరాయడం జరుగుతున్నదని అన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుండడంతో కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోల్పోయి రోడ్డును పడడం జరుగుతుందన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను తీసివేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని రావడంతో కార్మికుల హక్కులను కోల్పోవడం జరిగిందన్నారు.మోడీ ప్రభుత్వంపెట్టు బడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు,బహుళ జాతి,కంపెనీలకు ఉపయోగ పడుతూ దేశాన్ని తీవ్రఆర్థిక సంక్షోభంలోకి నెట్టడం జరిగిందన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఏ విధంగా తమ హక్కులు నిలుపుకోవాలని ఈ శిక్షణ లో ప్రధాన వక్తలు మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ఐఎఫ్టియు రాజకీయ శిక్షణ తరగతులు విజయ వంతం కావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలధి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామాంజనేయులు, సత్తార్ , గోపి, భాష, షేక్షావలి, నారాయణస్వామి,నారాయణ,జానయ్య, పిడిఎస్‌యు పట్టణ కార్యదర్శి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో రేడియో ప్రసారాలు ప్రారంభం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ లో ఇటీవల మిట్స్ కమ్యూనిటీ రేడియో

90. 8ఎంహెచ్‌జెడ్ ను ప్రారంభించడం జరిగింది. అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ రేడియో ప్రతి రోజు ఉదయం 6:00 నుంచి 7:00 వరకు భక్తి సంగీతం, మధ్యాహ్నం 12:00 నుంచి 2:00 వరకు , సాయంత్రము 4:00 నుంచి 6:00 వరకు ప్రసార కార్యక్రమాలు ను, 6:00 నుంచి 7:00 వరకు సినిమా పాటలను ప్రసారం చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలను మొబైల్ యాప్ ద్వారా మరియు రేడియో ల ద్వారా వినవచ్చని అన్నారు. మొబైల్ లో ప్లే స్టోర్ ద్వారా మిట్స్ కమ్యూనిటీ రేడియో 90. 8ఎంహెచ్‌జెడ్ ఇన్స్టాల్ చేసుకోవచ్చని, రేడియో ద్వారా 90.8ఎంహెచ్‌జెడ్ నందు ప్రసారం అవుతున్నాయని, ప్రతి ఒక్కరు కార్యక్రమంలను విని ఆస్వాదించాలని కోరారు.

సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నీటి కష్టాలు

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : పట్టణంలో ఎస్సి బాలుర సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నీటి కష్టాలు మొదలయ్యాయి.శుక్రవారం తెల్లవారుజాము నుంచి బకెట్లు తీసుకొని ఇక్కడికి సమీపంలోని సత్యసాయి వాటర్ ట్యాంక్ వద్ద నీటిని తోడుకున్నారు. నీటిని తెచ్చే సమయంలో బకెట్లు తీసుకొని అవస్థలు పడుతున్న విద్యార్థులకు రోడ్డుపై వెళ్లే వాహనాలు ద్వారా ప్రమాదం పొంచి ఉందని దీనికి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.వారంలో రెండు మూడు రోజులు నీటి కష్టాలు ఎదురవుతున్నాయని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు వాపోతున్నారు.పాఠశాల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థుల్లో టెన్షన్ మొదలవుతుందనిఇలాంటి సమయంలో స్నానం చేయడానికి తాగడానికి అందుబాటులో నీళ్లు లేకపోతే ఎలాగని ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని నీటి కష్టాలు తీర్చాలని వారు కోరుతున్నారు.

మిషన్ ఇంద్రధనస్సు పై శిక్షణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ కు వైద్య ఆరోగ్యశాఖలో అమలు జరుగుతున్నా ""మిషన్ ఇంద్రధనస్సు ""కార్యక్రమము పై ప్రపంచ ఆరోగ్యసంస్థవారి సహకారంతో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ .యుగంధర్ మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనసు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పుట్టిన ప్రతి బిడ్డకు పూర్తిస్థాయి వ్యాధినిరోధక టీకాలు వేయడమేనాని ఈవాక్సిన్ చిన్న పిల్లలకు వేయడంవల్ల టిబి, కోరింత దగ్గు, ధనుర్వాతం, నిమో నియా, పోలియో, తట్టు, మెదడు వాపు, మొదలగు వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. వైద్య శాఖలో అమలు జరుగుతున్న ప్రోగ్రామ్స్ పై తగిన అవగాహన ఏర్పరుచు కోవాలని, ప్రభుత్వ ఆదేశాలు మేరకు అన్ని వైద్య సేవలలో పురోగతి సాధించాలని కోరారు. డాక్టర్ చెన్నకేశవులు, ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలెన్స్ అధికారిడాక్టర్.భవాని, డాక్టర్ మనోజ్,డాక్టర్మహేంద్రనాథ్, డాక్టర్శ్రీహర్ష, పాల్గొన్నారు.

కృత్రిమ మేధ పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : అనంతలక్ష్మి కళాశాల ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్సు విభాగం ఆచార్యులు డా. కె మురళీధర్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్ప్రింగర్ ప్రచురణ సంస్థ ద్వారా కృత్రిమ మేధ పై వ్రాసిన పుస్తకాన్ని శుక్రవారం



పరిపాలన భవనంలో జవహర్ లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వీసి ఆచార్య జింక రంగ జనార్దన్ ఆవిష్కరించారు. పుస్తక రచయితను వీసి, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ అరుణ క్రాంతి, కళాశాల చైర్మన్ ఎం.అనంతరాముడు, డైరెక్టర్ ఎం. రమేష్ నాయుడు, ప్రిన్సిపల్ డా. వి మూర్తి రావు ఖోకలే ,నైపుణ్యాభివృద్ది డైరెక్టర్ ఎం. సురేంద్ర నాయుడు ,వైస్ ప్రిన్సిపాల్ రామ మూర్తి అభినందించారు. అనంతరం వీసి మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు పుస్తకం విద్యార్థు లకు ఉన్న వివిధ సందేహాలను నివృత్తి , నైపుణ్యాలు ప్రమాణాలను మెరుగుపరచుకోవచ్చని అన్నారు.

అనర్హత ఓటర్లను తొలగించాలి

విశాలాంధ్ర - రాప్తాడు : మండలం వివిధ గ్రామాల్లో ఉన్న అనర్హత ఓటర్లను తొలగించాలని తహశీల్దార్ లక్ష్మీనరసింహకు శుక్రవారం టీడీపీ మండల కన్వీనర్ వంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బీఎల్ఓలు వివిధ గ్రామాలలో చనిపోయిన వారిని, రెండు ఓట్లు ఉన్న వారిని, పెళ్లి చేసుకుని ఇతర ప్రాంతాలకు పోయిన వారిని, ఆయా గ్రామాల్లోని ఓటరు జాబితాలో ఉండడంతోపాటు ఇతర ప్రాంతాలలో నివాసం ఉంటూ అక్కడ కూడా ఓటరు జాబితా నందు వాటిని గుర్తించామన్నారు. వాటిని ఫారం-7ద్వారా తొలగించడానికి దరఖాస్తు చేశామని అయినా ఎన్నికల అధికారులు తొలగించలేదన్నారు.మరొకసారి అలాంటి వాటిని గుర్తించి తమరికి ఆధారాలతో ఉన్న సీరియల్ నెంబర్, బూత్ నంబర్, ఇంటి చిరునామా వివరాలతో ఉన్న జిరాక్స్ కాపీలను జతపరిచి ఇస్తున్నామన్నారు. వాటిని చరణ చేసి తొలగించవలసిందిగా కోరుతున్నామన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టరుకు, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి కూడా ఈ కాపీలను పంపుతున్నామన్నారు. కార్యక్రమంలో దండు కేశవ జూటూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఆయకట్టుకు నీరు అందించాలి

విశాలాంధ్ర-ఆత్మకూర్ : నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఆయకట్టుకి నీరు అందించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో సీపీఐ నాయకులు శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష ఎకరాలకు సాగునీటిని అందిస్తామని చెప్పి ఒక ఎకరాకు అందించలేదని మండిపడ్డారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చెరువులు ఎండిపోయే స్థితిలో ఉన్నాయని వాటిని ఎప్పుడు నింపుతారని ప్రశ్నించారు. తోపుదుర్తి ముత్యాల రిజర్వాయర్లను నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పిన ఎమ్మెల్యే నేటి వరకు కనీసం ఒక గంప మట్టినైన తరలించలేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చెరువులను వెంటనే నీటితో నింపి రిజర్వాయర్ల నిర్మాణానికి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయక కార్యదర్శి శ్రీకాంత్, ఆత్మకూరు మండల కార్యదర్శి రామకృష్ణ, సహాయక కార్యదర్శి శివ, రామాంజనేయులు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని స్థానిక సెయింట్ జోసెఫ్ ట్రైనింగ్ సెంటర్ లో కుట్టు మెషిన్ పై మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఎం.డి సుజాత తెలిపారు. శుక్రవారం ఉరవకొండలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మినిస్టరి ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటి కౌన్సిల్ సెయింట్ జోసెఫ్ ట్రైనింగ్ సెంటర్ వారి సహకారంతో ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని.. ఆధార్,రేషన్, ఓటర్ ఐడి,కుల ధ్రువీకరణ పత్రం,10వ తరగతి మార్కుల జాబితా, నకలుతో పాటు నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని రావాలని సూచించారు.10వ తరగతి లోపు ఉన్న వారు కూడా అర్హులే.రెండు నెలల పాటు ఈ శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.కుట్టు మెషిన్ లో ముఖ్యంగా డ్రాఫ్టింగ్,కటింగ్,స్టిచింగ్‌తో పాటు చిన్న పిల్లలకు,మహిళలకు, పురుషులకు సంబంధించిన కుట్లు,చేతి అల్లికలపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన వారితో శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు.మరింత సమాచారం కోసం గుంతకల్ రోడ్డు వద్ద ఉన్న సెయింట్ జోసెఫ్ ట్రైనింగ్ సెంటర్‌ను సంప్రదించాలని, 9885975744, 9676712514 నంబర్లను ఫోన్ చేయాలని తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-తాడిపత్రి : మండలం లోని అక్కన్న పల్లి గ్రామంలో ఉన్న ఝాన్సీ వృద్ధాశ్రమంలో మొద్దుమాను సునీత,శేఖర్ దంపతుల కుమారుడు కుశల్ పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా కుశాల్ కేక్ కట్ చేసి అవ్వ తాతలతో కలసి సంతోషాన్ని పాలుపంచు కున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సునీత శేఖర్ దంపతుల కుమారుని పుట్టినరోజు వేడుకలు ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ విధంగా చాలామంది తమ ఇంట్లో ఏదైనా శుభకార్యం జరిగినప్పుడు సేవా కార్యకమాలలో కలసి వేడుకలు చేసుకునే మంచి సంప్రదాయం మొదల వడం ఎంతో శుభసూచకమన్నారు . ట్రస్ట్ ఏర్పాటై నెల రోజులు కాకముందే మూడో సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. దీనికి సహకరించిన నా స్నేహితులు, సహచరులకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. ఆశ్రమం నిర్వాహకురాలు జ్యోతి లత, టీసీ ఓబులేసు, వరప్రసాద్, హుస్సేన్ భాష, మాబు వలి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 15, జూలై 2023

నకిలీ పట్టాలపై నిగ్గు తేల్చండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు శుక్రవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు నేతృత్వంలో సోమందేపల్లి సిపిఐ నాయకులతో కలసి సోమందేపల్లి లో ఉన్న నక్కలగుట్ట లో ప్రభుత్వము పేదల కోసం ఇంటి స్థలాలను మరియు ఇళ్లను మంజూరు చేయగా వాటిని అధికార వైసీపీ నాయకులు దురాక్రమణకు పాల్పడుతూ పేదలతో లాలూచీపడి కొంతమందికి పట్టాలిపించగా మరి కొంతమందికి అనధికారికంగా లేవట్లలో పునాదులు కట్టుకోమని చెబుతున్నారు. అసలైన లబ్ధిదారులకు నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు కావడం గగనమైపోగా అధికారులను ఆశ్రయించిన అధికార పార్టీ నాయకులకు ఎదురు చెప్పలేక పేదలకు సహాయం చేయలేక ఇబ్బంది పడుతున్నారు. వైసీపీలోనే రెండు వర్గాలకు ఏర్పడి ఒక వర్గం కొంతమందికి ఇంకొక వర్గం కొంతమందికి అనధికారికంగా వారి అనుచరులకే ఇల్లున్న వారికే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కావున అసలైన లబ్ధిదారులు నిజమైన పేదవారికి ఇల్లు లేని వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని అక్రమాలు అరికట్టాలని, సిపిఐ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల కార్యదర్శి బాలస్వామి, సిపిఐ నాయకులు సాయి నగర్ చాంద్బాషా ,వెంకటేశులు, మల్లికార్జున ,దామోదర్, అల్లా భకష్,పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

విశాలాంధ్ర - హిందూపురం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరక ప్రతి రైతుకు, ప్రతి ఎకరాకు పది వేలు సాగు సాయం తెలంగాణ ప్రభుత్వ తరహాలో ఇవ్వాలని హిందూపురం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.వి చలపతి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. దేశవ్యాప్తంగా రైతులు దేశ ప్రజలందరికీ ఆహార ధాన్యాలు, చిరు పంటలు, అనేక రకాల పంటలు పండించి ప్రజలందరికీ ఆరోగ్యాన్నిచ్చే అవసరమైన తిండినందిస్తున్న రైతాంగంను అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని, ముఖ్యంగా మన రాష్ట్రంలో పంటలకు గిట్టుబాటు ధరలు లేక, అకాల వర్షాలు వలన, అతివృష్టి, అనావృష్టి వలన రైతులు అప్పులు ఊబిలో కూరుకు పోవుతున్నారని,ఆత్మహత్యలు పరంపర కొనసాగుతున్నది, వలసలు బాట నిరంతరం ఆనవాయితీగా మారిందన్నారు. రైతులను ఆదుకోవడం కోసం సాగు సాయం కింద ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు సహాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేవస్తున్నామని మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి, శ్రీరాములు అంజినేయులు, ఇస్మాయిల్ పట్టణ సహాయ కార్యదర్శి, ఫక్రోద్దీన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ రాయలసీమ కరపత్రం విడుదల

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీకే పార్థసారథి ఆధ్వర్యంలో రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సీమను అభివృద్ధి బాట పట్టించేందుకు హామీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతానికి ఒక ప్రణాళిక ప్రకారం ఏం చేస్తామో చెప్తూ యువగలం పాదయాత్రలో భాగంగా యువ నాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఇచ్చిన మిషన్ రాయలసీమ హామీ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

రైతులందరికి పట్టాలు అందించండి

విశాలాంధ్ర-ఎన్పీకుంట : మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూమిని

సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు అందజేయాలని సిపిఐ మండల కార్యదర్శి వక్రమద్ధి జి.రమణ, సిపిఐ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు సూర్యనారాయణ రెడ్డిలు తహసిల్దార్ నరేంద్ర కుమార్‌కు శుక్రవారం సూచించారు.ఇప్పటికే మండలంలో ఎక్కువ మంది పేద రైతుల భూములను కొలతలు వేసి పట్టాలు అందించడానికి రికార్డులు సైతం తయారు చేస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. అయితే కొంతమంది రైతులకు భూమి కొలతలు వేస్తున్న విషయాన్ని తెలియకపోవడంతో వారు తమ భూములను కొలతలు వేసి పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అర్హులైన రైతులకు క్రింది స్థాయి సిబ్బంది చేతివాటంతో అన్యాయం జరుగుతున్నట్లు అధికారుల దృష్టికి సిపిఐ నాయకులు తీసుకెళ్లారు. సిపిఐ నాయకులు అధికారులకు ఈ విషయంపై విన్నవించుగా గ్రామాల్లో అర్హులుగా ఉండి జాబితాలో పేరు లేకపోతే వారి భూములను మరోసారి కొలతలు వేసి పట్టాలు అందించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని తహసిల్దార్ సిపిఐ నాయకులకు వివరించారు. అర్హులైన ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మండల తహసిల్దార్ నరేంద్ర కుమార్ వివరించారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి భూ చర్ల గ్రామానికి చెందిన కాపు ఆది లక్ష్మమ్మ తన ఇంటిలో గురువారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని గ్రామస్తులు పోలీసులు తెలియజేశారు. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఆదిలక్ష్మి వితంతువు ఒక కూతురు ఒక కొడుకు కలిగి వ్యవసాయం తదితర పనులు చేసుకుంటూ జీవనం సాగించేది ఇదివరలో వ్యవసాయం నూతనంగా గృహము నిర్మించటం వలన అప్పులు అధికమయ్యాయి, తన కూతురు భర్త వారం రోజులు కిందట అనారోగ్యంతో మృతి చెందారు. అల్లుడు వైద్య ఖర్చులకు కూడా అప్పులు చేశారు తన కూతురు కి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు కలరు వారి పోషణ ఆమె చూసుకోవాలి, తదితర కారణాలతో ఆమె జీవితం జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఉంటుందని తెలిపారు. పోలీస్ లుశవాన్ని పోస్టుమార్టం తరలించి కేసు నమోదు చేసుకొని బంధువులకు చెప్పారు.

మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి శుక్రవారం పట్టణములోని సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బాబా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ..అర్చకుల ద్వారా వేదమంత్రాలతో చైర్మన్కు స్వాగతం పలికి, వారి పేరున ప్రత్యేక పూజలను నిర్వహించారు. చైర్మన్ కాచెర్ల లక్ష్మిని ఘనంగా సన్మానించిన తర్వాత ఆలయం తరఫున ఆలయ కమిటీ అధ్యక్షుడు సూర్య ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు జ్ఞాపికను వారు అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోనే ప్రసిద్ధిగాంచిన బాబా గుడి ఇది అని, ప్రతిరోజు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. అంతేకాకుండా ఎంతోమంది పేద విద్యార్థులకు ఆలయ కమిటీ తరఫున సేవా కార్యక్రమాలతో పాటు, చదువును దృష్టిలో ఉంచుకొని వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజే యడం పట్ల ఆలయ కమిటీ వారిని వారు అభినందించారు. తన వంతుగా కూడా ఆలయ అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

శాకాంబరి అలంకరణలో పెద్దమ్మ తల్లి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాలే వీధిలో గల పెద్దమ్మ తల్లి

దేవాలయంలోని పెద్దమ్మతల్లి శుక్రవారం ఆషాడ మాస సందర్భం గా శాఖబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భం గా అర్చకులు వెంకటేష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం 20 రకాల కాయగూరలు 10 రకాల ఆకుకూరలతో అమ్మవారిని శాకంబరీ అలంకరణలో చేసిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ శాకంబరి అలంకరణకు బుగ్గ వంశస్తులైన బుగ్గ ప్రణీత్ దాతగా వ్యవహరిం చడంతో అర్చకు లు వారి పేరున ప్రత్యేక పూజలను నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి,పాడిపంటలతో రైతులు,ప్రజలు సుఖశాం తలతో ఉండాలన్న సంకల్పంతోనే అమ్మవారికి శాకంబరీ అలంకరణ నిర్వ హించడం జరిగిందని అర్చకులు ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రైతులకు చేసింది శూన్యం

విశాలాంధ్ర-ధర్మవరం: గత నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో రైతులకు చేసింది శూన్యమని, మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు గోనుగుంట సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని, అత్యధికంగా సాగుచేసిన వేరుశెనగ పంటకు క్రాఫ్ ఇన్సూరెన్స్ మంజూరు చేయకుండా రైతులను దగా చేశారని వారు మండిపడ్డారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు కూడా గ్రాఫ్ ఇన్సూరెన్స్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేరుశెనగకు కేవలం 130 రూపాయలు మంజూరు చేయడమంటే ముఖ్యమంత్రి కి రైతులు మీద ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని ఆరోపించారు. గతంలో ఎన్డీఏ చంద్రబాబు హయాంలో రైతులు పంటలు పండక నష్టపోతే పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ ను అన్ని పంటలకు వర్తించేలా చేసి రైతులు ఆదుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ కోసం ప్రతి ఏడాది రూ.1,100 కోట్లు నిధులు విడుదల చేస్తూ ఉంటే ఆ నిధులను ముఖ్యమంత్రి అమలుపరచకుండా పక్కదారి పట్టిస్తున్నారని వారు తెలిపారు. కేవలం ప్యానెల్ సెల్ మాన్ ప్యాకింగ్ కు 2000 మెగావాట్లకు 50 ఎకరాలు సరిపోతుంది కానీ కడపలో ముఖ్యమంత్రి జగన్ బినామీ అయిన శిరిడి సాయి కంపెనీ అభివృద్ధి కోసం 4,500 ఎకరాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా మహారాష్ట్ర నుంచి ట్రాన్స్ఫర్స్ 30000 నుంచి 40 వేలకు కొనుగోలు చేసి ట్రాన్స్ఫార్మర్ను బయట నుంచి 2 లక్షల దాకా అమ్ముతున్నట్లు వారు తెలిపారు. అందుకే ఎక్కడా కొత్త లైన్లు వేయకుండా పాత లైన్లే వాడి బిల్లులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, వారి నాయకులు ఇసుక, లిక్కర్, కంకర, గంజాయి, ఎర్రచందనం ద్వారా దోపిడీ చేస్తున్నది నిజము కాదా అని వారు ప్రశ్నించారు. మరి ధర్మవరంలో ఇల్లు పట్టాలి ఇచ్చి గుణాధివేయకపోతే, ఇల్లు కట్టుకోలేదని ఆ పట్టాను రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇక వైఎస్ఆర్సిపి ఆగడాలను తప్పక అడ్డుకుంటామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ రెడ్డి, డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, తుంపర్తి పరమేష్, దుస్సా కృష్ణ ,నబి రసూల్, ముదిగుబ్బ మండలం నాయకులు దేవేందర్ రెడ్డి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఐ పి..పెట్టి పరారైన పట్టు వ్యాపారి విజయ్

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని పట్టు వ్యాపారి విజయ్ రూ.5 కోట్ల 19 లక్షల 27 వేల 037 రూపాయలతో ఐపి పెట్టి పరారైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాలు ఇలా ఉన్నాయి నియోజకవర్గం లోని ముదిగుబ్బ మండలం భూధనం పల్లి గ్రామానికి చెందిన విజయ్ కొన్ని సంవత్సరాల కిందట ధర్మవరంలో స్థిరపడ్డారు. పట్టణములో మంచి నమ్మకమును సాధించి 28 మంది వద్ద అప్పులు తీసుకున్నాడు. ధర్మవరంలో సాయి జ్యోతి సొసైటీని ఏర్పాటు చేసుకొని ముడిపట్టు వ్యాపారం చేస్తుండే వాడు. అనంతరం ఎన్ హెచ్ డి సి నుంచి రాయితీతో ముడిపట్టును చేనేత కార్మికులకు సొసైటీ ద్వారా పంపిణీ చేసేవారు. గత కొన్ని రోజులుగా విజయ్ కుటుంబంతో సహా కనపడకపోవడం, ఆ తర్వాత ఓ లాయర్ ద్వారా ఐపి నోటీసులు అందించడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. పట్టణ వ్యాపారస్తుల వద్ద చేనేత కార్మికులు వద్ద మంచి వ్యాపారిగా పేరుగాంచి ఐపీ నోటీసులు ఎలా పెట్టాడో? అర్థం కాక బాధితులునానా ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలోనే ఆశ వర్కర్ శ్రీదేవి కూడా దాదాపు 6 కోట్ల వరకు ఐపి పెట్టిన విషయం పాఠకులకు విధితమే. బాధితులు ఏమి చేయాలో దిక్కుతోచక, తమ డబ్బులు ఎలా రాబట్టుకోవాలో అర్థం కాక, పేరుగాంచిన వ్యాపారు స్థల వద్ద తమ గోడును వినిపిస్తున్నారు. ధర్మవరం పట్టణంలో ఐపి అనేది జరగడంతో ఎవరిని నమ్మాలి? ఎవరిని నమ్మకూడదు? అప్పులు ఇచ్చినవారు ఐపి పెడితే? మా పరిస్థితి ఏమి అని బాధితులు వాపోతున్నారు. ఇటువంటి ఐపీ పెట్టిన వ్యక్తు లపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాధితులు వాపోతున్నారు.

సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలి

- ప్రజలకు మేలు జరిగేలా అధికారులు పనిచేయాలి
- అధికారులు బాధ్యతగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రజలకు అన్ని విధాల మేలు చేసేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు , రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ ఆదేశించారు.పుట్టపర్తి కలెక్టరేట్ లోని స్పందన సమావేశం మందిరంలో శుక్రవారం పుట్టపర్తి శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా ఇన్చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరామ్ అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ టీఎస్. చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఏడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ లిఖిత, పుడా చైర్పర్సన్ లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరామ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారులు దృష్టికి వచ్చిన సమస్యలు అన్ని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. నవరత్నాల ద్వారా పూర్తిస్థాయిలో 100 శాతం అర్హత కలిగిన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడం జరుగుతోందని, ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా లబ్ధి చేకూర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో 220 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలన్నారు. హౌసింగ్ కింద జిల్లాలో ప్రాధాన్యత ప్రకారం ఇళ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టాలన్నారు. సమావేశంలో వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రికి జిల్లా కలెక్టర్ నంది విగ్రహాన్ని బహుకరించి సత్కరించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు భాగ్య రేఖ, రాఘవేంద్ర, సిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, పీఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్డీఏ పిడి నరసయ్య, డిపిఓ విజయ్ కుమార్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, డ్వామా పిడి రామాంజనేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆ శాఖల డిఈలు, ఏఈ, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

వేరుశనగ శాస్త్రవేత్తలకి సన్మానం

విశాలాంధ్ర-కదిరి: కదిరి వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డా.సంపత్

కుమార్, డా.ప్రసన్న రాజేష్, డా.వేమన, డా.చెంద్రాయుడు, డా.నీలిమ, డా.వెంకటరమణ లను జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ ఏ.రమణారెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది కదిరి పరిశోధన స్థానానికి జాతీయ స్థాయిలో ఉత్తమ వేరుశనగ పరిశోధన విత్తనాభివృద్ధి సంస్థగా జాతీయ వ్యవసాయ మండలి అవార్డు ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా రైతాంగ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రైతన్నల కోసం తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే నూతన వంగడాలను ఉత్పత్తి చేయాలని ఆయన కోరారు. డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి, మండల బోర్డు చైర్మన్ వెంకటనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వాల్మీకి శంకర్

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పుట్టపర్తికి విచ్చేయడంతో ఆయన్ను వైసిపి నాయకుడు వాల్మీకి శంకర్ కలిసి అభినందనలు తెలిపారు. పుట్టపర్తి కలెక్టరేట్లో నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. దీనితో ఆయనను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

రైతులు రాగి పంటను సాగు చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలోని బోరు బావులు కింద రైతులు రాగి పంటను సాగు చేసుకోవాలని అగ్రీ అడ్వైజర్ మండల కమిటీ చైర్మన్ ప్రమీల శ్యాంసుందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి నటరాజు తెలిపారు. కొత్త చెరువులో నే వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల అగ్రి అడ్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఆర్ బి కే సిబ్బందితో సమావేశాన్ని శుక్లవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాగి పంట సాగు చేసే రైతులకు 50 శాతం సబ్సిడీతో రాగులను ఆర్బికే కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పిటిసి గంగాదేవి, శంకర్, ఏ ఈ ఓ ఉపేందర్ రెడ్డి, ఆర్ బి కే సిబ్బంది రెడ్డప్ప పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో అభివృద్ధి

విశాలాంధ్ర-ధర్మవరం : జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఎంపీడీవో సౌజన్యకుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని దర్శనమల మల్లాకాలువ గ్రామ సచివాలయాలను జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు సర్పంచ్ గోపాల్ రెడ్డి, నాగరత్నమ్మ, అనిత అధ్యక్షులుగా నిర్వహించి ఆ కార్యక్రమము యొక్క ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు తెలియజేశారు.అనంతరం ఎంపీడీవో సౌజన్యకుమారి విస్తరణాధికారి మమతా దేవి మాట్లాడుతూ గత ఏడు రోజుల నుండి వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 11 రకాల సర్వీసులను గూర్చి వివరించి, అర్జీలను తీసుకోవడం జరిగిందన్నారు. దర్శనమలలో రెండు గ్రామపంచాయతీలకు 1,260 సర్వీసులను పూర్తి చేయగా మల్లా కాలువ లో 1,404 సర్వీసులను పూర్తి చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలో షెడ్యూల్ తేదీల ప్రకారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల పార్టీ కన్వీనర్ ని అభినందించిన చంద్రబాబు

విశాలాంధ్ర - ఆగళి : మన టిడిపి యాప్ ను చురుకుగా వినియోగిస్తూ తెలుగుదేశం పార్టీ కోసం ఒక డిజిటల్ సైనికుడిగా శ్రమిస్తున్న మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామిని తెలుగు సంపాటి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. గురువారం విజయవాడలో జరిగిన నియోజకవర్గ పార్టీ సమావేశంలో కుమార్ స్వామికి అభినందన లేఖను చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నాట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు పార్టీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్నా అరాచకాలను అన్యాయలను ప్రజలకు చేరువయేలా యాప్ ద్వారా అవగాహనా కల్పిస్తూ 10 వేల పాయంట్లు సాధించడం గర్వహించదగ్గ విషయమని చంద్రబాబు అభినందనలు తెలిపినట్లు అయన వివరించారు.మీకృషి ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు గుర్తుపెట్టుకొంటుందని ఇదే చొరవ చూపి యాప్ వినియోగం లో మరింత స్ఫూర్తి గా నిలచి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చంద్రబాబు ఆకాంక్షించినట్లు కుమార్ స్వామి తెలిపారు.

శ్రమదానంతో మట్టి రోడ్డు

విశాలాంధ్ర - ఎన్పికుంట : మండల పరిధిలోని ధనియాని చెరువు పంచాయతీ కుంట్లపల్లి వారి పల్లి గ్రామస్తులు శుక్రవారం శ్రమదానంతో మట్టి రోడ్డును గ్రామస్తులు సొంత నిధులతో వేసుకోవడం జరుగు తుందని గ్రామ వాసులు వివరించారు. సోమరాజు కుంట నుంచి కుంట్లపల్లివారిపల్లె వరకు ఉన్న మట్టి రోడ్డును పునరుద్ధరించాలని ప్రజాప్రతినిధులకు విన్నవించిన ప్రయోజనం లేకపోవడంతో గ్రామస్తులు చందాలు వేసుకొని మట్టి రోడ్డును పునరుద్ధరించుకున్నట్లు గ్రామ ప్రజలు వివరించారు. మట్టి రోడ్డుకు అవసరమైన మట్టిని జెసిబి సాయంతో మట్టిని త నరలించి చదును చేసుకుంటున్నామని వివరించారు. మట్టి రోడ్డుకు అవసరమైన నిధులను తమ సొంత గ్రామం లోని ప్రజలందరూ చందాలు వేసుకుని మట్టి రోడ్డును నూతనంగా వేసుకుంటున్నామని ప్రజలు వివరించారు.

రోగులకు సేవ చేయుటలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయుటలోనే నిజమైన

సంతృప్తి కలదని శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు, చేతులమీదుగా రోగులకు వారి సహాయకులకు 380 మందికి భోజన పంపిణి (నారాయణ సేవ) నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రోగులకు సహాయకులకు భోజన పంపిణీ అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా అరిగెల పోతన్న హాస్పిటల్ అధినేత డాక్టర్ గణేష్ వారు నిర్వహించారని, వారికి సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఇటువంటి నారాయణ సేవా కార్యక్రమం నిర్వహించుట, అదికూడా దాతలే ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పుట్టపర్తి బాబా ఆశీస్సులు వల్లే నిర్వహించబ డుతోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎవరైనా దాతలు ఇటువంటి కార్యక్రమాన్ని చేయదలచిన వారు సెల్ నెంబర్ 9966047044 గాని 903044065కు గాని సంప్రదించవచ్చునని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నజీర్ తో పాటు వైద్యులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు ఓ వరం లాగా మారడంతో పాటుఎంతోమంది పేద రోగులకు ఆకలిని తీర్చుతోందని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ పట్ల సేవా సమితి వారికి సూపరింటెంట్ నజీర్ తోపాటు వైద్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 17 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

నైతిక విలువలే ప్రాతిపదికగా ప్రభుత్వానికి,
ప్రజలకు వారధిగా వాస్తవికతకు అద్దం పట్టే విధంగా
వార్తలను ప్రచురిస్తూ మెరుగైన సమాజం కోసం
7దశాబ్దాలుగా కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

బి.జగన్నాథ్
స్టాకిస్ట్ : ఎంఎల్ఎస్ పాయింట్
ముదిగుబ్బ, శ్రీ సత్యసాయిజిల్లా

శుభాకాంక్షలు

నైతిక విలువలే ప్రాతిపదికగా ప్రభుత్వానికి,
ప్రజలకు వారధిగా వాస్తవికతకు అద్దం పట్టే విధంగా
వార్తలను ప్రచురిస్తూ మెరుగైన సమాజం కోసం
7దశాబ్దాలుగా కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

చవ్వా లోకేశ్వరరెడ్డి
మేజర్ గ్రామ పంచాయితీ ఉపసర్పంచ
ముదిగుబ్బ, శ్రీ సత్యసాయిజిల్లా

అబద్దాలను నమ్మించే ప్రయత్నాలు మానుకోండి

విశాలాంధ్ర - తనకల్లు : ఫేక్ అకౌంట్లో అబద్దాలను నిజాలుగా మార్చాలనే ప్రయత్నాలను మానుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు సంతకాలతో పార్టీ లెటర్ ప్యాడ్ తో పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశాడంటూ సోషల్ మీడియాలో వచ్చిన లెటర్ ను ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరని మా పార్టీ సిద్ధాంతాలు గల పార్టీ అని ఒకరిని కించపరిచే విధంగా మాట్లాడరని తెలిపారు. జనసేన పార్టీ నాయకులకు జనసైనికులకు టిడిపి వారికి చిచ్చు రగలచాలనే మీ ప్రయత్నాలు మానుకోవాలన్నారు.మీ పార్టీ అవలంబిస్తున్న కుతంత్రాలు నమ్మే పరిస్థితుల్లో ఎవ్వరు లేరని తెలుపుతూ ఇలాంటి చౌకబారు నీచ సంస్కృతులతో ఒకసారి గద్దెనిక్కారని ఇప్పుడు ప్రజల్లో ఆదరణ తక్కువ కావడంతో ఏం చేయాలో తెలియక ఇలాంటి పనులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు గత నాలుగు సంవత్సరాల్లో 30 వేల మంది మహిళల ఆచూకీ గల్లంతయిందని నిఘా వర్గాల ద్వారా తెలుస్తోందని ప్రజలందరికీ తెలుసునని దీనిలో ఎవరి హస్తాలు ఉన్నాయో త్వరలో తెలుస్తాయన్నారు ఈ మహిళల ఆచూకీ పై సమాధానం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు ఈ వ్యవహారం పై అధిష్టానం తీసుకునే నిర్ణయం పై నడుస్తామని తెలిపారు. మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి మల్లికార్జున నాయకులు మహబూబ్ బాషా తిరుపల్లి దామోదర,రెడ్డిఖాన్,పక్కిరసాబ్,దస్తగిరి,గంగరాజు పాల్గొన్నారు.